ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 80
సంచిక : 195
పేజీలు : 3
బుధవారం, ఏప్రిల్ 01, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# కొండెక్కిన చికెన్ ధరలు

## తక్కువ మార్జిన్ తో షాప్ యజమానుల ఇబ్బంది

### బందుకు పిలుపు



**టీ మీడియా ,మార్చి 31 ,ఖమ్మం :** పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ

మిగతా 3లో

# ఎక్సైజ్ శాఖకు గోవిందుడి నామాలు






ఎడవవైపు బడి కుడివైపు బార్

- రోడ్డుపై వాహనాల పార్కింగ్
- మార్ట్ ముసుగులో బార్‌లుగా వైన్ షాపులు

**టి మీడియా, మార్చి 31, ఖమ్మం:**ఖమ్మం నగరంలో మద్యం దందా అదుపు తప్పుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 24 గంటల పాటు, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతుండగా, రెస్టారెంట్ ముసుగులో ఉదయం 6 గంటలకే బార్‌లు ప్రారంభమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

రేకుల షెడ్, ను "పక్క" నిర్మాణం ఉన్నట్టు లైసెన్స్‌లో పేర్కొన్నారు. . ఖమ్మం స్టేషన్ రోడ్‌లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఎదురుగా ఉన్న బాలాజీ బార్, మున్సిపల్ రికార్డుల్లో రెండు అసెస్‌మెంట్ నంబర్లు కలిగిన నిర్మాణంలో ముస్తఫానగర్ బార్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.యూ-టర్న్ ప్రాంతాల వరకు వాహనాలు అడ్డంగా పార్కింగ్ చేయడం సాధారణమైందిగా మారింది. ప్రశ్నిస్తే గొడవలకు దిగుతున్నారని ప్రజలు చెబుతున్నారు.ఖమ్మం నగరంలో "గోవిందుడు" పేరిట మద్యం సిండికేట్ దందా నడుస్తోందని సమాచారం. ఎక్సైజ్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఈ సిండికేట్ ఇటీవల ఏర్పడినట్లు తెలిసింది. నిబంధనలు ఉల్లంఘించడం, అధిక ధరలకు మద్యం విక్రయం, అనధికార కౌంటర్ల ద్వారా అమ్మకాలు నిర్వహించడం ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తున్నట్లు సమాచారం.ఈ సిండికేట్‌కు చెందిన వ్యక్తి 14 భీనామీ లైసెన్స్‌లు పొందినట్లు, మరికొన్ని సంస్థలను కూడా ఇటీవల తన



భారు లు తీరిన వాహనాలతో..
బార్ ల నడుస్తున్న వైన్ షాప్

### బాలకృష్ణ ఫోటోతో ఊర్వశి బార్

ఆధీనంలోకి తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### నకిలీ ఇంటి నంబర్లు

నగరంలోని కొన్ని వైన్ షాపులు, బార్‌ల లైసెన్స్‌లలో పేర్కొన్న ఇంటి నంబర్లకు ప్రస్తుతం ఉన్న దుకాణాల స్థలాలకు సంబంధం లేకపోవడం గమనార్హం.

### నడిరోడ్డుపై వాహనాలు

మద్యం సేవించిన వ్యక్తులు, బార్ యజమానులు ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారికి ప్రత్యేక అనుమతులు ఉన్నాయా అనే సందేహం వ్యక్తమవుతోంది. ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ వద్ద ఒక బార్ ముందు కారు అడ్డంగా నిలిపిన ఘటన కలకలం రేపింది. కారులోని ఒకరు మద్యం కొనడానికి బార్‌లోకి వెళ్లగా, డ్రైవర్ మద్యం సేవించి వాహనంలోనే కూర్చొని పెద్ద శబ్దంతో పాటలు వేసుకుని డ్యాన్స్ చేశారు.తరువాత రోడ్డుపైకి వచ్చి మరింతగా హంగామా

మిగతా 3లో

# ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ తనిఖీలు





- అలంకార ప్రాయంగా బయోమెట్రిక్ యంత్రాలా?
- కుళ్లిన కూరగాయలపై ఆగ్రహం

**టీ మీడియా, మార్చి 31,జూలూరుపాడు :** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. మంగళవారం జూలూరుపాడు మండలంలోని పలు విద్యా సంస్థలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఆహార నాణ్యత, మౌలిక వసతులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన కలెక్టర్ లోపాలను చూసి అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

### కస్తూరిబా పాఠశాలలో పఠన సామర్థ్య పరీక్ష

మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం డ జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్ నేరుగా 8వ తరగతి గదిలోకి వెళ్లారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా విద్యార్థుల చేత ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాలను చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిపై వివరాలు ఆరా తీశారు.

### ఆర్.ఓ ప్లాంట్లు అలంకారానికేనా?

పాఠశాల ఆవరణలో ఉన్న ఆర్.ఓ (క్ష్మ.ఉ) ప్లాంట్ పనిచేయక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా బయట నుండి నీటిని ఎందుకు తెప్పిస్తున్నారని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తారా? అని ప్రశ్నించారు. వారం రోజుల్లోగా ప్లాంట్‌ను బాగు చేయాలని డెడ్‌లైన్

మిగతా 3లో

# సత్తుపల్లి మున్సిపాల్టీలో ఏసీబీ సోదాలు

## -టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, అకౌంట్ సెక్షన్, పారిశుద్ధ్య విభాగాల్లో సోదాలు



**టి మీడియా, మార్చి 31, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీలో ఏసీబీ సాదాలు నిర్వహిస్తోంది. గత రెండేళ్ల కాలంలో భారీ స్థాయిలో అవినీతి అవినీతి జరిగిందంటూ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మికంగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఆర్‌ఐ, ఇంజనీరింగ్, అకౌంట్స్, పారిశుద్ధ్యం, బిల్ కలెక్టర్ తదితర విభాగాల్లో ఏసీబీ సిబ్బంది 15 మంది పలు విభాగాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు.పలు విభాగాలలో జరిగిన అవినీతిపై ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మార్చి 31 కావటం మరోపక్క ఏసీబీ సత్తుపల్లి మున్సిపాలిటీలో సోదాలు నిర్వహించటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మున్సిపాలిటీ సిబ్బందిని బయటికి రాకుండా వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ సేకరించారు. ఒక్కొక్కరిని ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత ఏసీబీ అధికారులు వివరాలు వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ఇది ఇలా ఉండగా మరో ఏసీబీ అధికారుల బృందం మున్సిపల్ కమిషనర్ కొండ్ర నరసింహ, మేనేజర్ మైసా శ్రీనివాస్ ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు.



## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

**- ఎరైవ్ అలైవ్ ప్రచారంలో సీఐ నాగరాజు**

**టి మీడియా, మార్చి 31,అశ్వారావుపేట:**రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం “ఎరైవ్ అలైవ్” కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఐ అఖిల,పోలీస్ సిబ్బంది, స్థానిక యువకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి’

**జిల్లా విద్యా శాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు**

**టి మీడియా, మార్చి 31,బూర్గంపహాడ్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల బూర్గంపాడులో నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాల మొరంపల్లి బంజర, ప్రాథమిక పాఠశాల, గౌతపురం నందు నిర్మాణంలో ఉన్న దివ్యాంగ పిల్లల టాయిలెట్స్ లను పరిశీలించారు. సివిల్ పనులు చాలా నిదానంగా నడుస్తున్నాయని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భవిత కేంద్రాలను, జ టాయిలెట్లను దివ్యాంగ పిల్లలకు వినియోగం లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.ఎస్ సర్వేను, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, ఎస్కే. కె.సైదులు, ఏ.నాగరాజు, శేఖర్, మండల విద్యాధికారి యదుసింహరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు -బైక్ ఢీ

**-ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు**

**టి మీడియా, మార్చి 31,జూలూరుపాడు :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ బస్సు, ద్విచక్ర వాహనం ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం జూలూరుపాడులోని ఒక ప్రైవేట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు విద్యార్థులను వారి ఇళ్ల వద్ద దింపేందుకు పాపుకొల్లు మీదుగా బేతాళపాడు గ్రామానికి వెళ్తోంది. అదే సమయంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు సంజు, శ్రీరామ్ ఇద్దరు ద్విచక్ర వాహనంపై గుండ్లరేవు గ్రామానికి వస్తున్నారు. గుండ్లరేవు సమీపంలోకి రాగానే, ఎదురెదురుగా వస్తున్న బస్సు, బైక్ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం ధాటికి ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జు కాగా, యువకులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో శ్రీరామ్ అనే యువకుడికి శరీర భాగాల్లో తీవ్ర గాయాలు కాగా, సంజుకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితులను చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

**వలస కూలీల ఆవేదన**

ప్రమాదానికి గురైన యువకులు మధ్యప్రదేశ్ నుండి వచ్చి బేతాళపాడులో గుడారాలు వేసుకుని కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బతుకుదెరువు కోసం వచ్చి రోడ్డు ప్రమాదం బారిన పడటంతో తోటి కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు



**టీ మీడియా, మార్చి 31, కొణిజర్ల :**విజయ ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం విద్యార్థులకు మూడో సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాలు, భావోద్వేగాల మధ్య వైభవంగా సాగింది.కార్యక్రమ ప్రారంభంలో మూడో సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్లకు ఆత్మీయ స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలు హాజరైన వారిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సీనియర్లతో గడిపిన మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహభావం, ఆనందం, కృతజ్ఞత భావాల సమ్మేళనంగా ఈ వేడుక కొనసాగింది.కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలిచిపోతాయని పేర్కొంటూ, నాలుగో సంవత్సరం విద్యార్థులు తమ భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదువుకుని మంచి విలువలతో ముందుకు సాగాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ వి. చిన్నయ్య




మాట్లాడుతూ, కళాశాలలో గడిపిన నాలుగు సంవత్సరాలు విద్యార్థుల జీవితానికి బలమైన పునాది వంటివని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి పౌరుడిగా, బాధ్యతాయుత వ్యక్తిగా ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అయేషా తరుణం, డీన్ డి. శ్రీనివాసరావు, ఏవో ఫరీద్ బాబా, పి. హరి ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాటిమీదగుంపు లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**టీ మీడియా,మార్చి 31,సింగరేణి(కారేపల్లి):** పాటిమీద గుంపు గ్రామపంచాయతీలో మంగళవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గుగులోతు సుజాత ప్రారంభించారు ఎన్ఆర్ఈజీఎస్ లో మంజూరైన రూ.3 లక్షలతో బచ్చలి బుజ్జమ్మ ఇంటి నుండి భాస్కర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు సర్పంచ్ సుజాత సంతోష్ తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రాధాన్యత క్రమంలో పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారాలతో చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల, వార్డ్ సభ్యులు విజయ, ఈసం రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జల దినోత్సవ క్విజ్

**విజేతగా పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలతబాలాజీ**

**గ్రామానికి గర్వకారణమైన ఘనత..**

**నీటి సంరక్షణపై చైతన్యానికి నిదర్శనం**




**టీ మీడియా,మార్చి31,సింగరేణి(కారేపల్లి):** పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలతబాలాజీ భారత ప్రభుత్వం నిర్వహించిన– పానీ కి పహేలీ –ప్రపంచ జల దినోత్సవ క్విజ్ పోటీలో విజేతగా నిలిచిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి పుష్పలత ,ఆర్డబ్ల్యూఏఈ నరేందర్ రావు లు తెలిపారు. ఈ పోటీలో విజేతగా నిలిచి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ క్విజ్‌లో ఆమె విజయం సాధించడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళా సంఘాల సభ్యులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## డా. గోళ్ళ భూపతి రావు,జె.వి.ఎస్ చంద్రశేఖర్‌లను సన్మానించి న పాకాల దుర్గాప్రసాద్



**టి మీడియా, మార్చి 31, భద్రాచలం :**పర్యావరణ ప్రేమికులు అయిన డా. గోళ్ల భూపతి రావు మరియు జె. వి. స్ చంద్ర శేఖర్ లను వా రు చేస్తున్న పర్యావరణ హితమైన కార్యక్రమాలు మొక్కలపెంపకం , వాటిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, నీటి నిల్వలు అటవీ శాఖ లో అవేర్నెస్ ప్రసంగాలు , వివిధ సేవా కార్యక్రమములు కు గాను డా. గోళ్ళ భూపతి రావు , జె. వి. స్ చంద్ర శేఖర్ లను శాలువాతో సత్కరించి అభినందించడ మయినది. ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వీరిద్దరూ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించడంలో మేటి ఘనులని రాష్ట్ర వ్యాప్తంగా వీరు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని నిస్వార్థంగా పదవి విరమణ తదుపరి ఇద్దరు ఒకే బాట లో పయనిస్తూ అందరికీ ఆదర్శం గా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని నేను ఘంటా పదం గా చెపుతున్నాను. కార్యక్రమం లో పాకాల లక్ష్మీ పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు

**టీ మీడియా ,మార్చి 31, కామేపల్లి:**కామేపల్లి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం అడిషనల్ డీసీపీ (లా ఁడ ఆర్డర్) ప్రసాద్ రావు సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సీజ్ చేసిన వాహనాలు మరియు సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

?ముఖ్యంగా వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని మరియు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా, (సిసిటిఎన్ఎస్) లో ఎప్పటికప్పుడు డేటాను అప్‌లోడ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కామేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముచ్చర్లలో సైడ్ డ్రైనేజీలు నిర్మించాలి

**-సీపీఎం, కాంగ్రెస్ డిమాండ్**

**టీ మీడియా, మార్చి 31, కామేపల్లి :**కామేపల్లి: కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామంలో డ్రైనేజీ సౌకర్యాలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీపీఎం, కాంగ్రెస్ నాయకులు ఎంపీడీఓకు, సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు.

రెండు గ్రామాల ప్రజలఅవస్థలు,జాస్తిపల్లి నుండి ముచ్చర్ల బస్టాండ్ సెంటర్ వరకు డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.డిమాండ్: అధికారులు వెంటనే స్పందించి నిధులు కేటాయించాలని, గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సీపీఎం నేత బాదావత్ శ్రీను కోరారు.ఈ కార్యక్రమంలో కనికరపు వీరస్వామి, వరికోళ్ళ సైదులు, ఘనపరపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐ లేక కామేపల్లి వాసుల అవస్థలు

**టీ మీడియా, మార్చి 31, కామేపల్లి:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఇద్దరు ఆర్ఐలు విధులు నిర్వహిస్తుండగా, సుమారు రెండు నెలల క్రితం ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ విరమణ చేశారు.దాంతో ఒకే ఒక్క ఆర్ఐ మిగిలి, పెండింగ్ పనులు లేకుండా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. అయితే ఇటీవల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ఒక్క ఆర్ఐ కూడా ఉద్యోగ విరమణ చేయడంతో ప్రస్తుతం కార్యాలయంలో ఆర్ఐ లేకుండా పోయింది.మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ పనుల కోసం కార్యాలయానికి వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ఏదైనా సర్టిఫికేట్ జారీ చేయాలంటే ఆర్ఐ క్షేత్రస్థాయి పరిశీలన, ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో పనులు నిలిచిపోయాయి.కొద్ది రోజులుగా ఆర్ఐ అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ నిరాశకు గురవుతున్నారు. మరోవైపు, డిప్యూటీ తహసీల్దార్ ఇటీవలే విధుల్లో చేరడంతో మండలంపై పూర్తి అవగాహన ఇంకా కలగలేదు.అత్యవసరంగా సర్టిఫికెట్లు అవసరమైన వారు సమయానికి పొందలేక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కామేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి శాశ్వత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను నియమించడంతో పాటు కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు నిప్పు!

**భారీగా దెబ్బతిన్న ఇంజిన్, బ్యాటరీ, వైరింగ్**

**టి మీడియా, మార్చి 31, జూలూరుపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం సాయిరాం తండాలో గుర్తు తెలియని దుండగులు బరితెగించారు. గ్రామంలో నిత్యం పారిశుధ్య పనులకు ఉపయోగించే గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు అర్ధరాత్రి నిప్పు పెట్టి దహనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ చాలా వరకు కాలిపోయి భారీ నష్టం వాటిల్లింది. సోమవారం రోజంతా గ్రామ పారిశుధ్య పనులు, ఇతర అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ట్రాక్టర్‌ను సాయంత్రం పని ముగిసిన అనంతరం పంచాయతీ కార్యాలయం ఎదుట నిలిపివేసి సిబ్బంది వెళ్లారు. అయితే అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ట్రాక్టర్ టైర్ వద్ద పట్టా పెట్టి నిప్పు పెట్టారు. మంటలు క్రమంగా వ్యాపించి టైర్‌తో పాటు బ్యాటరీ, ఇంజిన్ వైరింగ్ భాగం పూర్తిగా కాలిపోవడం ప్రారంభమైంది.
మంటలు చెలరేగడాన్ని గమనించిన సమీప నివాసితులు వెంటనే గ్రామ సర్పంచ్, ఇతర గ్రామస్తులకు సమాచారం అందించారు. స్థానికులంతా ఏకమై నీళ్లు పోసి మంటలను ఆర్పేయడంతో ట్రాక్టర్ పూర్తిగా దగ్ధం కాకుండా బయటపడింది. అయినప్పటికీ ప్రధాన భాగాలు కాలిపోవడంతో లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచే వాహనంపై ఇలాంటి దాడులకు పాల్పడటంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై సర్పంచ్ బానోత్ సుమలత, పంచాయతీ కార్యదర్శి బి.బాబులాల్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





## మహాలక్ష్మి పథకం విజయోత్సవ అభినందన సభ

**టి మీడియా, మార్చి 31,మధిర** :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈరోజు మధిర డిపోలో అభినందన సభ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు జరిగి, మహిళలు సుమారు ?10,000 కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపాలిటీ ఛైర్పర్సన్ సామినేని సుజాత, కోన ధని కుమార్, 10వ వార్డ్ కౌన్సిలర్ బోడెపుడి రేవతి, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, టి.వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఈ పథకం ద్వారా మహిళలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, సామాజికంగా మరియు ఆర్థికంగా వారికి బలాన్ని అందిస్తోందని తెలిపారు.అనంతరం ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు మహిళలను శాలువాలతో సన్మానించి, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలు, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (మెప్మా), మధిర డిపో సిబ్బంది, మహిళా ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన చికెన్ ధరలు

ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి , యాసిన్ , వాసు , ఉదయ్ , నరేష్ , శేషగిరిరావు , హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ తనిఖీలు

విధించారు. అలాగే చేతులు కడుక్కునే చోట ట్యాపులు లేకపోవడం, నిర్వహణలో లోపాలపై సిబ్బందిని వివరణ కోరారు.
ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ అంకిత్ మెరుపు తనిఖీలు
ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ అంకిత్ మెరుపు తనిఖీలు

**కూరగాయలు చూసి సీరియస్**

అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ కు దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలు కనిపించాయి. కిచెన్, స్టోర్ రూమ్‌లను పరిశీలించగా వంట కోసం ఉంచిన కూరగాయలు కుళ్లిపోయి దుర్వాసన వస్తుండటాన్ని గమనించారు. "విద్యార్థులకు ఇలాంటి ఆహారాన్ని వడ్డిస్తారా?" అంటూ అధికారులపై నిప్పులు చెరిగారు. వెంటనే ఆ కూరగాయలను పారేయించి, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని ఆదేశించారు. మెనూలో బీట్‌రూట్ వంటి పోషక విలువలున్న కూరగాయలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.

**బయోమెట్రిక్ యంత్రాలపై చురకలు**

పాఠశాలలో బయోమెట్రిక్ యంత్రాలు మూలకు పడి ఉండడంపై కలెక్టర్ స్పందించారు. "ఇవి కేవలం గోడలకు అలంకారానికేనా? పని చేయనప్పుడు వీటిని ఉంచడం ఎందుకు?" అని ప్రశ్నించారు. వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని, లేనిపక్షంలో తొలగించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందాల్సిన యూనిఫాంలు, స్పోర్ట్స్ కిట్ల పంపిణీపై ఆరా తీశారు.

**కలెక్టర్ హెచ్చరిక**

"విద్యార్థుల ఆరోగ్యం, విద్య విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కలెక్టర్ అన్నారు. అనవసర ఖర్చులు తగ్గించి, ఆ నిధులను విద్యార్థుల సౌకర్యాలకే వెచ్చించాలని సూచించారు. మెనూ పాటించకపోయినా, పరిశుభ్రతలో నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ?ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట తాసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీఓ తాళ్లూరి రవి, మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, ఎస్ ఓ పద్మజ, ప్రధానోపాధ్యాయురాలు సుభద్ర, విద్యాశాఖ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు.



## ఆదర్శంగా నిలిచిన గౌస్

**ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష**

**టి మీడియా, మార్చి 31, రుద్రంపూర్:** తన సేవా కాలమంతా నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసి గౌస్ అందరికీ ఆదర్శంగా నిలిచారని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎస్అండ్ పీసీ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన గౌస్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఫంక్షన్ కమిటీ, టెంపుల్ కమిటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓ అభిలాష మాట్లాడుతూ.. గౌస్‌తో కలిసి పనిచేసిన అనుభవం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన నిబద్ధత అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. పలువురు సహచరులు కూడా గౌస్ ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ జే.రాంబాబు, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కామరాజు, జమేదార్లు కమల్ సింగ్, జయరాజు, వై.శ్రీనివాస్, సీనియర్ గార్డ్స్ ఆర్.హనోక్ రాజ్, జనార్దన్ రావు, మల్లికార్జున్, సుధాకర్, గౌస్, వి.సురేశ్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు సుంకరి శ్రీనివాస్, ఈశ్వర్, నూకరాజు, తోటి గార్డ్స్, డ్రైవర్లు, బంధుమిత్రులు పాల్గొన్నారు. చివరిగా అందరూ కలిసి గౌస్ భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





## కారేపల్లి ప్రధాన రహదారిపై తెగిన విద్యుత్ వైరు

**మరోసారి తప్పిన భారీ ప్రమాదం**

**టీ మీడియా,మార్చి31,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మంగళవారం ఉదయం నిత్యం జనాల తో రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై విద్యుత్ వైరు తెగి రోడ్డుపై పడటంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.లేకపోతే బారి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే తరహా ఘటన గతంలో రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో కూడా చోటుచేసుకుంది.అప్పట్లో కూడా ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, ఇప్పటికీ శాఖలో ఎటువంటి మార్పులు రాకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.ప్రధానంగా విద్యుత్ తీగలపై ఆనుకుని పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడంలో విద్యుత్ శాఖ పూర్తిగా విఫలమవుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.చెట్ల కొమ్మలు తీగలకు తగిలి తరచూ షార్ట్ సర్క్యూట్లు, తీగలు తెగిపడే ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. సుమారు గంటకు పైగా విద్యుత్ కు అంతరాయం కలగడంతో కారేపల్లిలో నీ ప్రజలు  ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే పాత తీగలను మార్చడం, తీగలకు ఆనుకుని ఉన్న చెట్లను తొలగించడం, నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎక్సైజ్ శాఖకు

చేశారు. కారు గొల్లగూడెం రోడ్డుకు వెళ్లే మార్గాన్ని పూర్తిగా అడ్డగించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. హారన్ కొట్టినా, సెక్యూరిటీ గార్డు చెప్పినా వాహనాన్ని పక్కకు తీయలేదు.దీంతో కొందరు వాహనదారులు ఇబ్బంది పడుతూ పక్కగా వెళ్లగా, మరికొందరు వేరే మార్గాన్ని ఎంచుకున్నారు.ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బార్‌లు, వైన్ షాపులు నడిపేవారికి, మద్యం సేవించిన వారికి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా? పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.
(ఎక్సైజ్ ఆదాయానికి గోవింద నామాలు -- మరో కథనం లో)